# బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") - కస్టమర్లకు విధించబడే రుసుములు మరియు ఛార్జీలపై పాలసీ

ఉపోద్ఘాతము

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('BFL', 'బజాజ్ ఫైనాన్స్' లేదా 'ది కంపెనీ') అనేది, బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ. ఇది భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) తో రిజిస్టర్ చేయబడిన డిపాజిట్- తీసుకునే బ్యాంకింగ్-యేతర ఆర్థిక కంపెనీ (NBFC-D) మరియు NBFC-పెట్టుబడి మరియు క్రెడిట్ కంపెనీ (NBFC-ICC)గా వర్గీకరించబడి ఉంది. తదుపరిగా, RBI చే జారీ చేయబడిన స్కేల్-ఆధారిత ఫ్రేమ్‌వర్క్ ప్రకారం, BFL అప్పర్ లేయర్ NBFC గా వర్గీకరించబడింది. ఋణాలివ్వడం మరియు డిపాజిట్లు స్వీకరించే వ్యాపారములో BFL నిమగ్నమై ఉంది.

రిటైల్, SMEలు (చిన్న మరియు మధ్య తరహా ప్రతిపత్తి సంస్థలు), మరియు పట్టణ మరియు గ్రామీణ భారతదేశంలో గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న వాణిజ్య కస్టమర్లతో ఈ కంపెనీ వైవిధ్యమైన ఋణ విభాగమును కలిగి ఉంది. ఇది ప్రజల మరియు కార్పొరేట్ సంస్థల నుండి డిపాజిట్లను స్వీకరిస్తుంది మరియు తన కస్టమర్లకు వివిధ రకాల ఆర్థిక సేవల ఉత్పత్తులను అందజేస్తుంది. ఇది RBI, చెల్లింపులు మరియు పరిష్కరణ వ్యవస్థల విభాగము నుండి ప్రీ-పెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (PPI) లైసెన్సును కూడా కలిగి ఉంది.

ఈ పత్రము కస్టమరుకు పారదర్శకంగా వెల్లడింపు అయ్యేలా RBI యొక్క సదభ్యాసాల నియమావళి నిబంధనలకు అనుగుణంగా కస్టమర్లకు పాలన, నిర్ణయం మరియు రుసుములు మరియు ఛార్జీల విధింపు విధానాన్ని వివరిస్తుంది.

ఉద్దేశ్యము

RBI యొక్క సదభ్యాసాల నియమావళి, కస్టమరుకు విధించబడే రుసుములు మరియు ఛార్జీల కొరకు సముచితమైన సూత్రాలు మరియు పద్ధతులను ఏర్పాటు చేయాల్సిందిగా బోర్డును కోరుతుంది. తదనుగుణంగా, ఈ పాలసీ ఈ క్రింది అంశాలను కవర్ చేస్తుంది:

1. రుసుములు మరియు ఛార్జీలు విధించడానికి సూత్రాలు మరియు పద్ధతులు
2. మార్పు నిర్వహణతో సహా రుసుములు మరియు ఛార్జీల పరిపాలన; మరియు
3. సమీక్షా ఫ్రేమ్‌వర్క్.

రుసుములు మరియు ఛార్జీలు విధించడానికి సూత్రాలు మరియు పద్ధతులు

కస్టమర్లకు BFL వివిధ రకాల ఋణ ఉత్పత్తులను అందజేస్తుంది. ఇది కస్టమర్లకు ఫిక్సెడ్ డిపాజిట్ ఉత్పత్తులు, వివిధ చెల్లింపు ఉత్పత్తులు అదే విధంగా బీమా ఉత్పత్తుల 3వ పక్షపు పంపిణీని కూడా అందజేస్తుంది. తదనుగుణంగా, కస్టమరుచే పొందబడిన ఉత్పత్తులపై ఆధారపడి అది కస్టమర్లకు విభిన్న రుసుములు మరియు ఛార్జీలను విధించవచ్చు. కస్టమరుకు విధించబడే రుసుములు మరియు ఛార్జీల స్వభావాన్ని సంబంధిత ప్రోడక్ట్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు (PPG)లో నిర్దిష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది.

ఋణాలిచ్చే ఉత్పత్తి యొక్క స్వభావం మరియు సుస్థిరత్వము మరియు వ్యాపార కార్యకలాపాల యొక్క ముప్పును పరిగణన లోనికి తీసుకుని, BFL కస్టమర్లకు ఈ క్రింది విధమైన వివిధ రుసుములు మరియు ఛార్జీలను విధించవచ్చు:

a. **ముందస్తు రుసుములు మరియు ఛార్జీలు -** లోన్ ప్రాసెసింగ్/ బట్వాడాకు సంబంధించిన ప్రాసెసింగ్ రుసుములు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, కన్వీనియన్స్ రుసుములు మొదలగు వంటి రుసుములు మరియు ఛార్జీలు కస్టమర్ సంపాదించే దశలో విధించబడవచ్చు. అటువంటి ముందస్తు రుసుములు మరియు ఛార్జీల యొక్క స్వభావము మరియు పరిమాణము ఉత్పాదనా విభాగం ఆధారంగా వ్యత్యాసం కావచ్చు. ఉత్పాదన కార్యక్రమం ఆధారంగా ఈ రుసుములు మరియు ఛార్జీలను ముందస్తుగానైనా సేకరించాలి లేదా లోన్ మొత్తం నుండి అయినా మినహాయించుకోవాలి లేదా వర్తించే విధంగా వాయిదాతో పాటుగా వసూలు చేసుకోవాలి.;

b. **సేవా రుసుములు -** లోన్ సర్వీసింగ్ కోసం ఎన్ఓసి ఛార్జీలు, లోన్ సంబంధిత డాక్యుమెంట్ల రిట్రీవల్ ఛార్జీలు మొదలగు వంటి రుసుములు మరియు ఛార్జీలు కస్టమర్ల నుండి నిర్దిష్ట సేవా సంబంధిత అభ్యర్థనల కోసం ఋణ కాలవ్యవధిలో కస్టమరుకు విధించబడవచ్చు.

c. **కంటింజెంట్ రుసుములు మరియు ఛార్జీలు -** ఈ ఛార్జీలు లోన్ జీవిత చక్రంలో జరిగే పాక్షిక-ప్రీపేమెంట్, ముందస్తుగా ముగింపు, లోన్ యొక్క షరతులు మరియు నిబంధనల పట్ల సమ్మతి వహించకపోవడం, బౌన్స్ మొదలగువంటి నిర్దిష్ట లావాదేవీ/ ఘటనపై ఆధారపడి ఉంటాయి మరియు తదనుగుణంగా, ఈ ఛార్జీలు అట్టి ఘటనలు సంభవించిన సందర్భంలో మాత్రమే విధించబడవచ్చు.

d. **విలువ జోడింపు సేవలు (BFL చే తయారు చేయబడినవి) -** ఆస్తి పత్రాల ఛార్జీలు, EMI కార్డు రుసుములు, CIBIL ట్రాన్స్‌యూనియన్ రిపోర్ట్ (CTR) మొదలైన విలువ జోడింపు సేవల కొరకు రుసుములు మరియు ఛార్జీలు అట్టి విలువ జోడింపు ఉత్పత్తి / సేవల కొనుగోలు /

లభ్యతపై కస్టమర్లకు విధించబడాలి. అటువంటి ఛార్జీలు ముందస్తుగానే సేకరించుకోబడవచ్చు లేదా కస్టమరుకు నిధులు ఇవ్వబడవచ్చు; మరియు

e. **తృతీయ-పక్షపు ఉత్పత్తులు మరియు సేవల పంపిణీ -** బీమా, సాధారణ బీమా, ఆరోగ్య బీమా మొదలైన వివిధ తృతీయ-పక్షపు ఉత్పత్తులు మరియు సేవలను BFL పంపిణీ చేయవచ్చు. అటువంటి తృతీయ-పక్షపు ఉత్పత్తులు మరియు సేవల మొత్తాన్ని ముందస్తుగా సేకరించవచ్చు లేదా కస్టమరుకు నిధులు సమకూర్చవచ్చు.

BFL చే అందించబడే విభిన్న ఉత్పత్తుల వ్యాప్తంగా వివిధ రుసుములు మరియు ఛార్జీల యొక్క ప్రదర్శనాత్మక జాబితా ఈ పాలసీ యొక్క **అనుబంధం 1** లో ఇవ్వబడి ఉంది. వివిధ ఋణాలు మరియు ఇతర ఉత్పత్తులలో కస్టమర్లకు విధించదగిన వాస్తవ రుసుములు మరియు ఛార్జీలు ఉత్పత్తి ప్రోగ్రామ్ మార్గదర్శకాల (PPG) పత్రంలో భాగంగా కవర్ చేయబడతాయి.

తదుపరిగా, రుసుములు మరియు ఛార్జీల అమలు/ విధింపుకు సంబంధించి, కంపెనీ ఈ క్రింది విధంగా చూసుకుంటుంది:

1. ఒప్పందం / షరతులు మరియు నిబంధనలలో భాగంగా అన్ని రుసుములు మరియు ఛార్జీల గురించి కస్టమరుకు స్పష్టమైన మరియు పారదర్శకమైన కమ్యూనికేషన్ చేయబడుతుంది.
2. లోన్ ఉత్పత్తిని పొందడం కోసం ఒప్పందంలో తెలియజేయబడని ఏవైనా ముందస్తు రుసుములు మరియు ఛార్జీలను కస్టమరుపై విధించకూడదు; మరియు
3. రెగ్యులేటరీ/చట్టబద్ధమైన మార్పుల కారణంగా మార్పు జరిగి ఉంటే తప్ప, ఆకస్మిక / సేవా ఛార్జీలు లేదా కొత్త ఆకస్మిక/ సేవా ఛార్జీని ప్రవేశపెట్టడంలో ఏదైనా మార్పు జరిగితే దానిని కేవలం భావికాలంలో మాత్రమే అమలు చేయాల్సి ఉంటుంది.

రుసుములు మరియు ఛార్జీల కొరకు పరిపాలనా ఫ్రేమ్‌వర్క్

ఏవైనా కొత్త రుసుములు మరియు ఛార్జీలు మొదటగా సహేతుకతతో పాటుగా PPG కమిటీ ఆమోదం కోసం సమర్పించబడతాయి. PPG కమిటీచే ఆమోదించబడగానే, వాటిని బోర్డు యొక్క ముందస్తు ఆమోదం కొరకు సమర్పించాల్సి ఉంటుంది. బోర్డు ఆమోదించిన అనంతరం మాత్రమే కొత్త రుసుములు మరియు ఛార్జీలను అమలు చేయాల్సి ఉంటుంది.

కాలానుగత సమీక్షా ఫ్రేమ్‌వర్క్

ఈ పాలసీ, బోర్డుచే కనీసం సంవత్సరానికి ఒకమారు సమీక్షించబడుతుంది.

అనుబంధము **1-** వివిధ ఋణ ఉత్పత్తుల క్రింద వివిధ రుసుములు మరియు ఛార్జీల ప్రదర్శనాత్మక జాబితా మరియు వివరాలు

| **వ.నం** | **రుసుములు మరియు ఛార్జీల పేరు** | **సొమ్ము ఆధారితం/ ధర ఆధారితం** | **వివరణ** |
|---|---|---|---|
| | | **ముందస్తు రుసుములు మరియు ఛార్జీలు** | |
| 1 | ప్రాసెసింగ్ రుసుములు: | నిర్ధారితం / ధర | ఒక లోన్ ప్రాసెస్ చేసినందుకు వసూలు చేయబడే రుసుములు |
| 2 | ముందస్తు వడ్డీ | నిర్ధారితం / ధర | లోన్ ప్రాసెస్ చేసే/బట్వాడా చేసే సమయంలో కస్టమరు నుండి అడ్వాన్సుగా వడ్డీగా సేకరించబడే మొత్తము |
| 3 | మ్యాన్‌డేట్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు | నిర్ధారితం | కస్టమర్ల యొక్క మ్యాన్‌డేట్ రిజిస్టర్ చేసుకున్నందుకు విధించబడే రుసుములు |
| 4 | డాక్యుమెంటేషన్ ఛార్జీలు | నిర్ధారితం | కస్టమర్ల యొక్క డాక్యుమెంట్ల వెరిఫికేషన్ కొరకు విధించబడే రుసుములు |
| 5 | ఫ్లెక్సీ రుసుములు | నిర్ధారితం | వ్యక్తిగతమైన కస్టమర్ అవసరాలు తీర్చుకోవడానికి ఫ్లెక్సీ వేరియంట్ లోన్ పొందడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 6 | స్టాంప్ డ్యూటీ | నిర్ధారితం / ధర | చట్టబద్ధ ఛార్జీలు |
| 7 | కన్వీనియెన్స్ రుసుము | నిర్ధారితం / ధర | ప్రస్తుతమున్న BFL నెట్‌వర్క్/వ్యాపారులు మరియు డీలర్ల మౌలిక సదుపాయాలకు ప్రాప్యతను అనుమతించడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |

| వ.నం | రుసుములు మరియు ఛార్జీల పేరు | సొమ్ము ఆధారితం/ ధర ఆధారితం | వివరణ |
|---|---|---|---|
| 8 | లోన్ పెంపుదల రుసుము | నిర్ధారితం | అదనపు రిస్క్ కవర్ చేయడానికై కస్టమర్ యొక్క లోన్ మొత్తము పెంచినందుకు గాను కస్టమరుకు విధించబడే రుసుములు |
| 9 | పరిమితి పెంపుదల రుసుము | నిర్ధారితం | కస్టమర్ యొక్క పరిమితిని పెంచినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 10 | లావాదేవీ రుసుము | నిర్ధారితం | ఒక EMI కార్డు లేని కస్టమరుకు విధించబడే లావాదేవీ రుసుము |
| 11 | క్రెడిట్ సురక్ష రుసుము | నిర్ధారితం | కస్టమర్ డిఫాల్ట్ అయిన పక్షములో మొబైల్ ఫోన్ వాడకంపై పరిమితి విధించడానికి గాను మొబైల్ ఫోన్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్ క్రెడిట్ సురేఖ అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 12 | నిబద్ధత రుసుము | నిర్ధారితం | లోన్ మంజూరు చేయబడిన మీదట ఆ ఋణ సదుపాయమును పొందని సందర్భములో లోన్‌లను ప్రాసెస్ చేసినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 13 | తనఖా ఉత్పన్నము రుసుము/తిరిగి మదింపు చేయబడిన తనఖా ఉత్పన్నము రుసుము | నిర్ధారితం | ఒక ఆస్తిని తనఖా ఉంచినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 14 | ఆస్తి మదింపు రుసుము | నిర్ధారితం | ఒక ఆస్తిని మదింపు చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 15 | తనఖా ఛార్జీలు | నిర్ధారితం | తాకట్టు ప్రక్రియలను నిర్వహించడానికి మరియు ఆర్థిక లావాదేవీలలో ఆస్తిని రక్షించడానికి గాను కస్టమరుకు విధించబడే రుసుములు |
| 16 | CERSAI ఛార్జీలు | నిర్ధారితం | CERSAI ప్లాట్‌ఫామ్ యొక్క సర్వీస్ ఛార్జీల కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 17 | కంపెనీల రిజిస్ట్రార్ దాఖలు ఛార్జీలు | నిర్ధారితం | కంపెనీల రిజిస్ట్రార్ తో పత్రాలను దాఖలు చేసినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| | | **సర్వీస్ రుసుములు** | |
| 18 | స్విచ్ రుసుము | రేటు | ఒక వేరియంట్ లోన్ ని మరొక వేరియంట్ లోన్ కి మార్పిడి చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 19 | మారకపు రుసుములు | రేటు | ఫిక్సెడ్ వడ్డీ రేటును ఫ్లోటింగ్ వడ్డీ రేటుగా లేదా అటుదిటుగా మార్పిడి చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 20 | నవీకరణ రుసుము/td> | నిర్ధారితం | విలువ తగ్గే ఆస్తి యొక్క మెచ్యూరిటీ మీదట లోన్ నవీకరణ కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 21 | వార్షిక నిర్వహణ ఛార్జీలు | నిర్ధారితం / ధర | కస్టమర్ యొక్క ఫ్లెక్సీ లోన్ సదుపాయమును క్రియాశీలంగా ఉంచడానికి కస్టమరుకు విధించబడే రుసుములు |
| 22 | స్వాపింగ్ ఛార్జీలు | నిర్ధారితం | కస్టమర్ మ్యాన్‌డేట్ స్వాపింగ్ కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 23 | అంతరరాష్ట్ర బదిలీ కోసం నిరభ్యంతర సర్టిఫికెట్ | నిర్ధారితం | వాహనం అంతరరాష్ట్ర బదిలీ కొరకు నిరభ్యంతర పత్రమును జారీ చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 24 | డూప్లికేట్ నిరభ్యంతర సర్టిఫికెట్ కొరకు ఛార్జీలు | నిర్ధారితం | లోన్ ముగిసిన అనంతరం తాకట్టును తీసివేయడానికి నిరభ్యంతర పత్రమును జారీ చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |

| వ.నం | రుసుములు మరియు ఛార్జీల పేరు | సొమ్ము ఆధారితం/ ధర ఆధారితం | వివరణ |
|---|---|---|---|
| 25 | ప్రైవేటు నుండి కమర్షియల్ కోసం నిరభ్యంతర సర్టిఫికెట్ | నిర్ధారితం | ప్రైవేటు నుండి కమర్షియల్ కి వాహనాన్ని మార్పిడి చేయడం కోసం నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 26 | మదింపు ఛార్జీలు | నిర్ధారితం | ఒక ఆస్తిని మదింపు చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 27 | ఖాతా ఓపెనింగ్ ఛార్జీలు | నిర్ధారితం | సెక్యూరిటీలచే సురక్షితమైన ఒక లోన్ కోసం ఒక ఖాతాను మొదలు చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 28 | తాకట్టు నిర్ధారణ ఛార్జీలు | నిర్ధారితం | షేర్లు తాకట్టు ఉంచడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 29 | తాకట్టు ఆహ్వానం ఛార్జీలు | నిర్ధారితం | కస్టమర్ యొక్క షేర్లతో ముడిపడి ఉన్న తాకట్టును విడిపించడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు (NSDL/CDSL ఛార్జీలను కవర్ చేయడానికి) |
| 30 | డీమ్యాట్ షేర్ బదిలీ ఛార్జీలు | రేటు | డీమ్యాట్ షేర్ల బదిలీ కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 31 | లోన్ తిరిగి బుక్ చేసుకునే ఛార్జీలు | నిర్ధారితం | కస్టమర్ అభ్యర్థనపై ఒక లోన్ రీబుకింగ్ కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 32 | డిపాజిటరీ పార్టిసిపెంట్ ఛార్జీలు | నిర్ధారితం | డీమ్యాట్ ఖాతాలో నిలిచిపోయిన సెక్యూరిటీల కోసం కస్టోడియల్ సేవ కొరకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 33 | నగదు చేపట్టు ఛార్జీలు | నిర్ధారితం | నగదు రూపంలో లోన్ బట్వాడా చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు. |
| 34 | ప్రత్యక్ష నగదు వసూలు ఛార్జీలు | నిర్ధారితం | నగదు రూపంలో లోన్ తిరిగి చెల్లింపు సౌకర్యమును అందించడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 35 | స్టేట్‌మెంట్ జారీ ఛార్జీలు | నిర్ధారితం | ఏవైనా స్టేట్‌మెంట్లు అందించడం కోసం కస్టమరు నుండి వసూలు చేయబడే రుసుములు |
| 36 | అగ్రిమెంట్ కాపీ ఛార్జీలు | నిర్ధారితం | ఒప్పందపత్రము నకలు అందించడం కోసం కస్టమరు నుండి వసూలు చేయబడే మొత్తము. |
| 37 | పరిపాలన ఛార్జీలు | నిర్ధారితం | వివిధ పరిపాలనా ఖర్చులను భర్తీ చేయడానికి కస్టమరు నుండి వసూలు చేయబడే మొత్తము. |
| 38 | పేమెంట్ గేట్‌వే లావాదేవీ ఛార్జీలు/ ప్లాట్‌ఫామ్ ఛార్జీలు/ బదిలీ ఛార్జీలు | నిర్ధారితం | డిజిటల్ చెల్లింపు/బదిలీలు/లావాదేవీల కోసం ఒక ప్లాట్‌ఫామ్ అందించడం కోసం కస్టమరు నుండి వసూలు చేయబడే ఛార్జీలు |
| 39 | లైన్ ఆఫ్ క్రెడిట్ ఏర్పాటు రుసుము | నిర్ధారితం | ఒక క్రెడిట్ లైన్ ఏర్పాటు చేయడం కోసం కస్టమరు నుండి వసూలు చేయబడే మొత్తము. |
| 40 | మనీ లోడింగ్ ఛార్జీలు | నిర్ధారితం / ధర | పేమెంట్స్ వ్యాలెట్ లోనికి డబ్బును పంపించడం కోసం కస్టమరు నుండి వసూలు చేయబడే ఛార్జీలు |
| **తాత్కాలిక రుసుములు మరియు ఛార్జీలు** | | | |
| 41 | బౌన్స్ ఛార్జీలు | నిర్ధారితం | చెల్లింపు సాధనం నిరాకరించబడినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 42 | అపరాధపు వడ్డీ | రేటు | EMI చెల్లింపులో ఆలస్యమైనందుకు కస్టమరుకు విధించబడే వడ్డీ |

| వ.నం | రుసుములు మరియు ఛార్జీల పేరు | సొమ్ము ఆధారితం/ ధర ఆధారితం | వివరణ |
|---|---|---|---|
| 43 | అదనపు అపరాధపు వడ్డీ | రేటు | BFLకి అవసరమైన పత్రాలను సమర్పించకపోవడంతో సహా దానికే పరిమితం కాకుండా, ఒప్పందం మరియు/లేదా మంజూరు లేఖ నిబంధనలను ఉల్లంఘించిన సందర్భంలో కస్టమరుకు విధించబడే వడ్డీ |
| 44 | మ్యాన్‌డేట్ తిరస్కరణ రుసుములు | నిర్ధారితం | కస్టమర్ బ్యాంక్ యందు మ్యాన్‌డేట్ రిజిస్టర్ చేసుకోనందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 45 | పాక్షిక ముందస్తు చెల్లింపు రుసుములు: | రేటు | లోన్ పాక్షికంగా ముందస్తు చెల్లింపు చేయడానికి అనుమతించినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 46 | ముందస్తు ముగింపు ఛార్జీలు | రేటు | లోన్ పూర్తిగా ముందస్తు చెల్లింపు చేయడానికి అనుమతించినందుకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 47 | చట్టబద్ధమైన ఛార్జీలు | నిర్ధారితం | చట్టబద్ధమైన ఖర్చును వసూలు చేసుకోవడానికై కస్టమరుకు విధించబడే రుసుములు |
| 48 | చట్టబద్ధమైన మరియు పునఃస్వాధీన ఛార్జీలు | నిర్ధారితం | కంపెనీచే చేయబడిన చట్ట ప్రక్రియలు మరియు పునఃస్వాధీన వ్యయాల కొరకు కస్టమరుకు విధించబడే రుసుములు. |
| 49 | స్టాక్‌యార్డ్ ఛార్జీలు | నిర్ధారితం | తిరిగి స్వాధీనం చేసుకున్న వాహనాలను పార్కింగ్ చేసి నిర్వహించడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 50 | ఆడిట్ / తనిఖీ ఛార్జీలు | నిర్ధారితం | సమ్మతి వహింపును నిర్ధారించుకోవడానికి గాను ఆడిట్ మరియు తనిఖీ సేవల కొరకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 51 | నోటీసు ఛార్జీలు (డిఫాల్ట్ / ఇంటిమేషన్ / LTV ఉల్లంఘన/ అంతిమ వేలం ఇంటిమేషన్) | నిర్ధారితం | నోటీసు జారీ చేసినందుకు అయిన ఛార్జీలను వసూలు చేసుకోవడానికై కస్టమరుకు విధించబడే రుసుములు |
| 52 | వేలం ఛార్జీలు | నిర్ధారితం | వేలం నిర్వహించడానికి చేసిన ఖర్చులను వసూలు చేసుకోవడానికై కస్టమరుకు విధించబడే రుసుములు |
| 53 | బ్రోకరేజ్ ఛార్జీలు | నిర్ధారితం | కస్టమరుచే డిఫాల్ట్ అయిన సందర్భములో కస్టమర్ షేర్లను అమ్మడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 54 | RC తనఖా ఆలస్యపు ఛార్జీలు | నిర్ధారితం | బట్వాడా చేసిన అనంతరం కొంత నిర్దిష్ట వ్యవధి దాటిన తర్వాత RC అందుకోవడంలో ఆలస్యం కొరకు కస్టమరుకు విధించబడే రుసుములు |
| 55 | రద్దుపరచు ఛార్జీలు | నిర్ధారితం | లోన్ రద్దు చేసుకున్న ఉదంతములో ప్రాసెసింగ్ వ్యయమును భర్తీ చేసుకోవడానికై కస్టమరుకు విధించబడే రుసుములు |
| **BFL చే అందించబడే విలువ జోడింపు సేవ** | | | |
| 56 | EMI కార్డు రుసుము | నిర్ధారితం | ఒక EMI కార్డు సదుపాయమును అందజేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 57 | హెల్త్ EMI (HEMI) కార్డు | నిర్ధారితం | హెల్త్ EMI కార్డు సదుపాయమును అందజేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 58 | యాడ్-ఆన్ కార్డు రుసుము | నిర్ధారితం | అదనపు EMI కార్డు / హెల్త్ EMI కార్డు సదుపాయమును అందజేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 59 | ఆస్తి గ్రాహ్యత | నిర్ధారితం | ముప్పు విశ్లేషణ కొరకు ఒక ఆస్తిని మదింపు చేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |

| వ.నం | రుసుములు మరియు ఛార్జీల పేరు | సొమ్ము ఆధారితం/ ధర ఆధారితం | వివరణ |
|---|---|---|---|
| 60 | సిబిల్ ట్రాన్స్‌యూనియన్ రిపోర్ట్ రుసుము (CTR) | నిర్ధారితం | CTR రిపోర్టు అందజేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| 61 | బిజినెస్ ఫిట్‌నెస్ రిపోర్టు | నిర్ధారితం | BFR రిపోర్టు అందజేయడం కోసం కస్టమరుకు విధించబడే రుసుములు |
| **తృతీయ - పక్షపు ఉత్పత్తులు మరియు సేవల పంపిణీ** | | | |
| 62 | జీవిత బీమా | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన జీవిత బీమా కొరకు మొత్తము |
| 63 | సాధారణ బీమా | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన సాధారణ బీమా కొరకు మొత్తము |
| 64 | ఆరోగ్య బీమా | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన ఆరోగ్య బీమా కొరకు మొత్తము |
| 65 | ఫైనాన్షియల్ ఫిట్‌నెస్ రిపోర్టు | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన FFR రిపోర్ట్ కొరకు మొత్తము |
| 66 | ఫైనాన్షియల్ ఫిట్‌నెస్ సమగ్రమైన రిపోర్టు | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన FFDR రిపోర్ట్ కొరకు మొత్తము |
| 67 | క్రెడిట్ కార్డ్ | నిర్ధారితం | కస్టమరుచే పొందబడిన క్రెడిట్ కార్డ్ కొరకు మొత్తము |
| 68 | GPS ఉపకరణము | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన GPS ఉపకరణము కొరకు మొత్తము |
| 69 | బై బ్యాక్ ధర భరోసా | నిర్ధారితం | కస్టమరుచే పొందబడిన బై బ్యాక్ గ్యారంటీ కొరకు మొత్తము |
| 70 | సహాయత ఉత్పత్తులు (పొడిగించబడిన వ్యారెంటీ, ఫోన్‌సేఫ్, లైఫ్ సెక్యూర్, అసెట్ సెక్యూర్, సబ్‌స్క్రిప్షన్లు వంటివి) | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన సహాయత ఉత్పత్తుల కొరకు మొత్తము |
| 71 | పెట్టుబడి ప్లాన్‌లు | నిర్ధారితం | కస్టమరుచే కొనుగోలు చేయబడిన/పొందబడిన పెట్టుబడి ప్లానుల కొరకు మొత్తము |